నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ - కౌటాల

తహసీల్దార్‌గా కిరణ్‌కుమార్ విధులు నిర్వర్తించి బదిలీపై కాగజ్‌నగర్‌కు వెళ్తున్న సందర్భంగా బుధవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా ఇక్కడ విధులు నిర్వర్తించినా సిబ్బంది అందరు సహకరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు దేవేందర్, దిలీప్, రాంచందర్, నాగరాజు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ - వాంకిడి

ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో నిరుద్యోగ యువకులకు ఎస్‌బీఐ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూర్ ఆధ్వర్యంలో బుధవారం ఏసీ, ఫ్రిజ్ రిపేరింగ్‌పై యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ కుమురం లక్ష్మణ్ తెలిపారు. 18 నుండి 45 ఏండ్ల లోపు వయసు కలిగి, 10వ తరగతి చదివిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులతో పాటు నాలుగు ఫొటోలు జతపరచాలన్నారు. ఈ నెల 14 నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని, ఆసక్తి కలిగిన యువత అదే రోజు సామగ్రితో హాజరుకావాలని కోరారు. నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ముందుగా వచ్చిన 35 మందిని మాత్రమే ఎంపిక చేయనున్నట్టు తెలిపారు.

రిజర్వేషన్లపై హైరానా..!

- పాతవి కొనసాగుతాయా..మారుస్తారా అనేది సందిగ్ధం
- సిట్టింగ్‌లో ఆందోళన..ఆశావహుల్లో ఆశలు
- పల్లె పోరుపైనే అందరి దృష్టి కేంద్రీకృతం
- సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అత్యంత కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. నూతన ప్రభుత్వం ఏర్పడింది. తాజాగా పల్లె పాలనలో కీలకమైన పంచాయతీ ఎన్నికలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. పల్లె పోరులో తలపడేందుకు రాజకీయ పార్టీలు, ఆశావహులు సిద్ధమవుతున్నారు. సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతుండగా..రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు అందరిలో హైరానాకు గురిచేస్తోంది. ఇప్పుడుంతా ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లపైనే అందరిలో అనుమానం రేకెత్తిస్తోంది. పాత ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టాన్ని నూతన సర్కారు అనుసరిస్తుందా.. లేదంటే అసెంబ్లీ ఆమోదం తీసుకొని చట్ట సవరణ చేస్తుందా అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2024 జనవరి 31తో పాత పాలకవర్గాల గడువు తీరిపోవడం..ఫిబ్రవరి 1 నుంచి కొత్త పాలక వర్గాలు కొలువు దీరాల్సి ఉండగా.. బీసీ రిజర్వేషన్లు ఖరారు కాకపోవడం.. త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు కూడా రానుండటంతో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయా లేదా అనేది సందిగ్దంగా మారింది. ప్రస్తుతం పల్లెల్లో ఈ పరిణామాలు హాట్ టాపిక్‌గా మారాయి.

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోవడం.. కొత్త ప్రభుత్వం కొలువు దీరడం వంటి పరిణామాలు జరిగిపోయాయి. ఇప్పుడంతా అందరి దృష్టి పల్లె పోరుపైనే పడింది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం మారిపోవడంతో ఇప్పుడున్న రిజర్వేషన్లు కొనసాగుతాయా లేదా అనేది సందిగ్దంగా మారింది. ముఖ్యంగా ప్రస్తుత సర్పంచ్‌లను ఈ సమస్య మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పాత రిజర్వేషన్లు కొనసాగితే మరోసారి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవేళ రిజర్వేషన్లు మారితే మాత్రం కొత్త వారు పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2019లో నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను పదేండ్లకు వర్తింపజేసింది. ఈ చట్టం ప్రకారం 2019లో జరిగిన స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రకారం 2024లో నూతనంగా జరగాల్సి ఉంటుంది. కానీ రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు జరగడం.. బీఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇప్పుడంతా రిజర్వేషన్లపైనే చర్చ ఊపందుకుంది. ఇది వరకు చేసిన చట్టం ప్రకారం పదేండ్లు అవే రిజర్వేషన్లు కొనసాగే అవకాశం ఉండగా.. కొత్త ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్ట సవరణ చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ చట్ట సవరణ చేసి కొత్తగా రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తే మాత్రం పాతవి మారిపోయేందుకు ఆస్కారం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.దీంతో ఒకవేళ ఇదే జరిగితే ప్రస్తుత సర్పంచ్‌ల్లో చాలా మంది పోటీకి అనర్హులు కానున్నారు. కొత్త వారికి అవకాశం లభించేందుకు ఆస్కారం ఉంటుంది. కానీ పాత రిజర్వేషన్లే కొనసాగితే మాత్రం రెండోసారి పోటీ చేసేందుకు అనేక మంది సర్పంచ్‌లు సిద్ధమవుతున్నారు.



పాలకవర్గమా..అధికారుల పాలనా..?

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 12,780 వార్డులు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాలు వాటి జనాభా ప్రకారం రిజర్వేషన్లను ఎన్నికల సంఘం కేటాయిస్తుంది. ఇది వరకు ఐదేండ్లకో సారి రిజర్వేషన్లు మారుతూ ఉండేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలో మార్పులు చేసి పదేండ్లకు విధించింది. మరోపక్క కులాల వారీగా రిజర్వేషన్లు అమలు చేసినా..మహిళలకు మాత్రం 50శాతం రిజర్వేషన్లు అమలు చేయడం తప్పనిసరిగా ఉంటుంది. మరోపక్క ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు ఖరారు కాకపోవడం.. త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది అనుమానంగా మారింది. మరోపక్క ఎన్నికల కమిషన్ మాత్రం పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ కేంద్రాలు, ప్రిసైడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది వివరాలను తీసుకొని సిద్ధంగా ఉంచారు. ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు రాగానే ఎన్నికలు నిర్వహించేందుకు సంసిద్ధులవుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో పంచాయతీల వివరాలు

జిల్లా	పంచాయతీలు
ఆదిలాబాద్	468
కుమురంభీం-ఆసిఫాబాద్	335
నిర్మల్	396
మంచిర్యాల	310

అన్ని సిద్ధం చేస్తున్నాం : శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ రాలేదు. కానీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులతో పాటు అవసరమైన పోలింగ్ సిబ్బంది వివరాలను తీసుకున్నాం. అక్కడ్నుంచి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు ప్రారంభిస్తాం.

విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లారం, అర్అర్ కాలనీలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మంచి భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడిఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్, ఎంఈఓ మనుకుమార్, సర్పంచ్ సీతారాం ఉన్నారు.

అంగవైకల్యం గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు



నవతెలంగాణ-తాండూర్

నాడీ వ్యవస్థ లోపం, అంగవైకల్య సమస్యలు గల పిల్లలకు మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్‌లో బుధవారం ఫిజియోథెరపీ సేవలందించామని ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. సేవలను ఫిజియోథెరపిస్ట్ వెంకటేష్ ప్రతి బుధవారం అందిస్తారని తెలిపారు. 0-18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ పిల్లలకు భవిత కేంద్రంలో విద్యతో పాటు అన్ని రకాల సేవలు అందిస్తామని తెలిపారు. మండలంలోని దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ప్రధానోపాధ్యాయులు బి.రవీందర్, వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో విశ్రాంత ఉద్యోగుల ఐక్యంగా ముందుకు సాగాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణాగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. సంఘం ఇచ్చే పిలుపులను ఎప్పటికప్పుడు విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 17న నిర్వహించే పెన్షనర్స్ డేకు ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సదానందం, సహాయ అధ్యక్షులు సుభాష్, సహాయ కార్యదర్శి తాజుద్దీన్, జిల్లా కోశాధికారి లింగన్న, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షులు రమేష్, భవన అధ్యక్షులు నాంపల్లి శంకర్, నాయకులు మధుసూదన్‌గౌడ్, కిష్టయ్య, సూరు, రాజేశ్వరి, కనకమ్మ పాల్గొన్నారు.

వెంకటేశ్వర, శివాలయం ఆవరణలో బోరు ఏర్పాటు



నవతెలంగాణ - వేమనపల్లి

మండలంలోని నీల్వాయి గ్రామంలో భక్తుల సౌకర్యార్థం వెంకటేశ్వర, శివాలయ ఆవరణలో యువకులు మంచినీళ్ల నాగరాజు, ఏలేశ్వరం శేఖర్, లక్ష్మీ నివాస్ ముందడ, రెబ్బెన సంతోష్ ఆర్థిక సాయంతో బోరు, మోటార్ ఏర్పాటు చేశారు. మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, నీల్వాయి సర్పంచ్ గాలి మధు మోటార్ స్టార్ట్ చేసి బోరును ప్రారంభించారు. సహృదయంతో ఆలయ ప్రాంగణంలో బోరు, మోటార్‌ను ఏర్పాటు చేసిన యువకులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఎనగంటి తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పుప్పిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నెండుగురి మధుసూదన్, దినేష్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, పూర్ణచంద్రరెడ్డి, చెన్నూరి చందు, చెన్నూరి పురుషోత్తం పాల్గొన్నారు.

సీఐటీయూ గెలవాలి..మార్పు రావాలి

- ఎస్‌సీఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో మార్పు రావాలంటే సీఐటీయూను గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. బుధవారం ఫిట్ కార్యదర్శి వంగల శ్రీను అధ్యక్షతన ఎస్ఆర్పీ-3 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. తమ సంఘం సింగరేణి సంస్థ రక్షణ, కార్మికులు ఎదుర్కొంటున్న క్వార్టర్లు, తాగునీరు, రోడ్లు ఇతర సమస్యలపై నిత్యం పోరాటం చేస్తోందన్నారు. కార్మికుల పక్షాన ఉండి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం గుర్తైన ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యరాజ్, బాలాజీ, డివిజన్ నాయకులు శ్రీధర్, సాగర్, రాకేష్, డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.



కార్యాలయాలు లేని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో కార్యాలయాలు లేని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 19 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలో దాదాపుగా 10కి పైగా ఏజెన్సీలకు జిల్లా కేంద్ర పరిధిలో కార్యాలయాలు లేవన్నారు. దీని వల్ల సంబంధిత ఏజెన్సీల ద్వారా నియమితులైన ఉద్యోగులు వారికి ఏదైన సమస్యలు వస్తే ఎక్కడ చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలకు కార్యాలయాలు ఉండాలనే నిబంధనలు ఉన్నాయని, జిల్లాలో కొన్ని ఏజెన్సీలు ఆ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఏజెన్సీలకు కేటాయించిన ఫోన్ నెంబర్లు కూడా పనిచేయడం లేవన్నారు. ఉద్యోగులకు చెల్లించవలసిన ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు కొన్ని ఏజెన్సీలు చెల్లించడం లేదని, దీని వల్ల ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్య వస్తే సొంత డబ్బులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని తెలిపారు. ఇటువంటి అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తిక్ పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



నవతెలంగాణ - బెజ్జూరు

మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ రోజారమణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రోజారమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ భూమేశ్వర్ మాట్లాడుతూ కొత్త రేషన్‌కార్డుల కోసం కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారి రాజులనాయుడు మాట్లాడుతూ మండలంలో త్వరలో రైతుబంధు విడుదలవుతుందని తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ నీటి పారుదల శాఖ డీఈఈ అజయ్ మాట్లాడారు. మండలంలో ఐదు చెక్‌డ్యాంలు మంజూరైనట్టు తెలిపారు. మండలంలోని ఊడ్సరంగపల్లికి రూ.2.85కోట్లు, కుకుడ గ్రామానికి రూ.3.10కోట్లు, బెజ్జూరుకు రూ.3.49 కోట్లు, కృష్ణపల్లికి రూ.3.8కోట్లు, సుష్మీర్‌కు రూ.4.31కోట్లు మంజూరైనట్టు తెలిపారు. పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మండలంలో మంచినీటి సమస్య ఉందని, సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, సర్పంచ్ అన్వర్‌హుస్సేన్ కోరారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యుసీలు పృథ్వీరాజ్, అభిలాష్ మాట్లాడారు. మోటార్ సమస్య వల్ల మంచినీరు అందలేదని, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యాధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద 17 పాఠశాలలు మంజూరయ్యాయన్నారు. అందులో ఎలుకపెల్లి పాఠశాల ప్రారంభించామని, కృష్ణపెల్లి, బెజ్జూరు పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మండలంలో అంగన్‌వాడీలు కొనసాగుతున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ తెలిపారు. గర్భిణులకు, బాలింతలకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో గృహ సందర్శన నిర్వహిస్తున్న తెలిపారు. బెజ్జూరులో తునికాకు రాయల్టీ సక్రమంగా అందడం లేదని సర్పంచ్ అన్వర్ హుస్సేన్ సభ దృష్టికి తీసుకొచ్చారు. రాయల్టీ అందని వారి వివరాలు సంబంధిత బీట్ అధికారులకు తెలియజేస్తే రాయల్టీ అందజేస్తామని బీట్ అధికారి శ్రీధర్ తెలిపారు. మండలంలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం అధికంగా ఉందని, రైతులు గుంపులుగుంపులుగా వెళ్లాలని సూచించారు. పత్తి ఏరే రైతులు, పశువుల కాపర్లు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డి, రమేష్‌బాబు, ఏఓ రాజులనాయుడు, ఏఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ అభిలాష్, పృథ్వీరాజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గోలేటి సీఈఆర్ క్లబ్‌లో ఖాదీ మేళా ప్రారంభం



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీఈఆర్ క్లబ్‌లో వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠాన్(జమ్మికుంట) వారు ఏర్పాటు చేసిన ఖాదీ మేళాను బుధవారం గోలేటి ఓసీ ప్రాజెక్టు అధికారి నాయిని ఉమాకాంత్ ప్రారంభించారు. మొదట గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్టాల్‌లోని వస్త్రాలను పరిశీలించారు. అనంతరం వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ నెల 20 వరకు నిత్యం ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు మేళా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని కార్మికులు, కార్మిక కుటుంబసభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

కార్మికులకు అండగా నిలబడే టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ - రెబ్బెన

కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా నిలిచే తెలంగాణ బొగ్గు గని కార్మి సంఘాన్ని గెలిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం బెల్లంపల్లి ఏరియాలోని వర్క్‌షాపులో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులకు ముఖ్యంగా ఏరియా వర్క్‌షాపు ఉద్యోగులకు టీబీజీకేయస్ నాయకత్వం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు ఎన్నో రకాల హక్కులు కల్పించి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్, గృహరుణ వడ్డీమాఫీ, తల్లిదండ్రులకు ఉచిత వైద్యసౌకర్యం లాంటి ఎన్నో హక్కులను కల్పించడం జరిగిందన్నారు. లాభాల వాటా తెలంగాణ ప్రభుత్వ హయాంలో 14 శాతం నుండి 32 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కార్మిక హక్కులు రక్షించబడాలన్నా, కార్మికులకు అందుబాటులో ఉండి నాయకత్వం ఉండాలన్నా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. సమావేశంలో టీబీజీకేయస్ సెంట్రల్ కమిటీ నాయకులు ప్రకాష్‌రావు, మంగీలాల్, టీబీజీకేయస్ మాజీ ఉపాధ్యక్షులు సదాశివ్, ఏరియా నాయకులు రాజేశం, కుమారస్వామి, ఫిట్ కార్యదర్శి కందుల తిరుపతి, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు మొలకాల చంద్రయ్య, వైకుంఠం, నాయకులు లక్ష్మీనారాయణ, రసుల్ కృష్ణ, శ్రీనివాస్ పాట్య, వెంకటస్వామి, రామయ్య, రాజం, హరీసింగ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే ఫ్లెక్సీలు చించిన దుండగులు

నవతెలంగాణ-కడెం



మండలంలోని పెద్దూర్ గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అభిమానులు పెట్టుకున్న ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి చించివేశారు. గమనించిన మండల కాంగ్రెస్ నాయకులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై కోసన రాజు ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఫ్లెక్సీలను చించి పక్కన పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నాయకులు కుమ్మరి రమేష్, దేవేందర్ గౌడ్, మక్కు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను కోరారు.

సాగర్ సూపర్ మార్కెట్‌లో లక్కీడ్రా

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



వినియోగదారులకు మరింత చేరువయ్యేల సాగర్ సూపర్ మార్కెట్ 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి ద్విచక్రవాహనాలను అందించారు. నవంబర్ 13 నుంచి డిసెంబర్ 13 వరకు రూ.1000 కొనుగోలు చేసిన వారికి ఒక కూపన్‌ను అందించారు. బుధవారం భుక్తాపూర్, దస్నాపూర్‌లోని సాగర్ సూపర్ మార్కెట్‌లో ప్రజల సమక్షంలో లక్కీ డ్రాను నిర్వహించారు. రెండు చోట్ల నిర్వహించిన డ్రాలో 8 మంది గెలుపొందారు. వారికి ద్విచక్రవాహనాలను సూపర్ మార్కెట్ ఎండీ దమ్‌కొండవార్ సాగర్ చేతుల మీదుగా అందించారు. గెలుపొందిన వారిలో సాయికిరణ్, జమత్, సీహెచ్ వెంకట్‌రెడ్డి, ఏవన్ ఉన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవాలి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల సరిహద్దు పంట పొలాల్లో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు అడ్డుకోవాలని వీడీసీ సభ్యులు, గ్రామ ప్రజలు కోరారు. బుధవారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తాననీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. రైతుల పంట పొలాలు సంరక్షించేందుకు ధర్నాకు సైతం సిద్ధమని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న రైతాంగానికి తన మద్దతు ఉంటుందన్నారు. అనంతరం రైతులు ఎమ్మెల్యేను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేష్ కుమార్, జెడ్పీటీసీ రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, వీడీసీ ఛైర్మెన్ గంగారెడ్డి, ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ రాజాలింగం, నర్సయ్య, వసీం, రాజారెడ్డి, పండరి, నాగరాజు, మహిపాల్, మహిబూబ్, ఇషాక్, విజయ్, విలాస్, అన్వేష్, వీడీసీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్త్రీలపై హింసాత్మక ఘటనలు విచారకరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆధునికంగా సమాజం అభివృద్ధి చెందుతున్న తరుణంలోనూ స్త్రీలపై హింసాత్మక ఘటనలు విచారకరమని మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీ బాయి అన్నారు. స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా సఖీ కేంద్రం, డీహెచ్‌ఈడబ్ల్యూ విభాగం ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాలికలు, మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న చట్టాలను వివరించారు. ఫోక్సో, బాల్య వివాహ, గృహహింస చట్టాలతో పాటు సైబర్ నేరాలపై పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీ బాయి మాట్లాడుతూ మహిళాలపై హింసాలు పెరుగుతున్నాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటివి నేర్చుకుంటూ రక్షణ పొందాలన్నారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. సఖి కేంద్రంలో అందే సేవలపై ముమ్మర ప్రచారం కల్పించాలన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత్ స్త్రీ శక్తి జాతీయ సభ్యురాలు ఝూన్సీ, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, ఐసీడీఎస్ పీడీ మిల్కా, డీఈఓ ప్రణీత, సీడబ్ల్యూసీ ఛైర్మెన్ వెంకటస్వామి, సభ్యులు సమీరుల్ల ఖాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్. డీసీపీఓ రాజేందర్ ప్రసాద్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, సఖీ నిర్వాహకులు సరస్వతి, లీగల్ అడ్వైజర్ మంజుల పాల్గొన్నారు.

అట్టహాసంగా దివ్యాంగుల క్రీడా పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సవ్యాంగులతో తాము సమానమనే మనో ధైర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో దివ్యాంగులకు క్రీడ పోటీలను నిర్వహిస్తున్నామని డీఆర్డీఓ కిషన్ తెలిపారు. బుధవారం ఇందిరా ప్రియదర్శి స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా స్థాయి వికలాంగుల క్రీడోత్సవాలను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ కిషన్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులో వెనకబడి లేరనే నమ్మకం కలిగించేల పోటీలు కొనసాగుతాయన్నారు. పోటీల్లో గెలుపొటములు సహజమని, ఓడిన వారు గెలుపు కోసం మరింత కష్టపడాలన్నారు. తాము ఎందులో కూడా వెనక కాదని నిరూపించేల క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ మిల్కా, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, దివ్యాంగుల సంక్షేమ సంఘాల నాయకులు నగేష్, సునీల్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఇంటి పన్ను త్వరితగతిన వసూలు చేయాలి

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ సురేష్ బాబు అన్నారు. మండల ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో 50 మంది ఉపాధి హామి కూలీలు పనికి వచ్చేలా చూడాలన్నారు. నర్సరిలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిచేసి అందులో విత్తనాలు వేయాలన్నారు. పారిశుద్ధంపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెంచిన మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శిరీష రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డు వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం ఖాతాదారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. గోలేటి గ్రామంలోని ఖైరిగూడ గ్రామస్తులకు రమేష్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం సభ్యులు బ్యాంకు స్కీంల గురించి, ముఖ్యంగా సామాజిక భద్రత పథకాల గురించి మ్యాజిక్‌షో, మాటలు, పాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ముఖ్యంగా డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విశ్వప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ సలుగు స్రావన్, క్యాషియర్ సురేష్, బ్రాంచ్ స్టాఫ్ ఇమ్రాన్, జనార్ధన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ, ఖైరిగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులు గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-కడెం

ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెదురు కోసం, మేకలు, గొర్ల కపర్లు గాని అటవీ ప్రాంతాలకు వెళ్తె అటవీ అధికారులు దాడులకు పాల్పడవద్దన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లోని పనులను పూర్తి చేసేల చర్యలు తీసుకుంటామన్నారు. కడెం ప్రాజెక్టు సమస్యలపై పూర్తి నివేదికలు తయారు చేసి తమకు ఇవ్వాలని ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ టీం అధికారుల సూచనలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అయ్యే బడ్జెట్‌ను తెలియజేస్తే వచ్చే అసెంబ్లీ సమావేశంలో సీఎంతో చర్చించి నిధులకు కృషి చేస్తానన్నారు. గంగాపూర్ బ్రిడ్జి నివేదిక తయారు చేయాలని, కడెం ప్రాజెక్టు, సదర్‌మట్, సరస్వతి కెనాల్‌లకు సంబంధించిన సమగ్ర నివేదిక అందించాలన్నారు. వాటి మరమ్మత్తుల పనులు వేగం పెంచి రైతులకు యాసంగి పంటకి సాగునీరు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. మండలంలోని ప్రజలకు విద్య, వైద్యం, తాగు, సాగునీరు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా అందేలా కృషి చేయాల్సిన బాధ్యత అధికారులదేనని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చిన నేరుగా తనను కలవాలన్నారు. పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంటోనీ అలెగ్జాండర్, తహసీల్దార్ రాజేశ్వరీ, ఏపీఓ జయదేవ్, ఏపీఎం రాజారాం, ఈజీఎస్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించాలి

- భైంసా డీఎల్పీఓ శివకృష్ణ



కుభీర్‌లోని సౌన గ్రామంలో పాఠశాల సౌకర్యాల గురించి తెలుసుకుంటున్న డీఎల్పీఓ శివకృష్ణ

నవతెలంగాణ-కుభీర్

మండలంలో గ్రామాల్లో ఎప్పటికపుడు పారిశుధ్య పనులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేల చూడాలని డీఎల్పీఓ శివకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పిల్డ్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలను ఎప్పటికపుడు సందర్శించి సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించాలని డీఎల్పీఓ సూచించారు. పచ్చదనం, పరిశుభ్రత, తడిపొడి చెత్త సేకరణ, విద్యుత్, తాగునీరు సరఫరాపై పంచాయతీ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లింబద్రీ, ఉపాధి హామీ ఏపీఓ హరిలాల్, పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు విజయ్, సంజు, కమల్ సింగ్, మహేష్, మునీర్, సాగర ఉన్నారు.

నర్సరీ మొక్కల పరిశీలన

మండలంలోని సౌన గ్రామాన్ని బుధవారం భైంసా డివిజనల్ పంచాయతీ అధికారి శివ కృష్ణ సందర్శించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రధాన వీధుల గుండా వెళ్లి మురికి కాలువలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సిరీలను పరిశీలించి మొక్కలను పెంచేలా కృషి చేయాలన్నారు. ఎప్పటికపుడు మురికి కాలువలు శుభ్రం చేసి చెత్త చెదారం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రె సంగీత ఆనంద్, పంచాయతీ కార్యదర్శి ప్రేమల ఉన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి : ఏఐటీయూసీ



ఆదిలాబాద్‌లో నిరసన తెలుపుతున్న ఆటో యూనియన్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నియంత పాలన పోయి ప్రజాస్వామిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈ ప్రభుత్వం ఆటో కార్మికులను పట్టించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో వారికి ఉపాధి లేకుండా పోతుందని ప్రత్యామ్నయంగా ఉపాధి చూపాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. బుధవారం ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఠాకూర్ హోటల్ వద్ద నిరసన తెలిపారు. తమను ఆదుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కారణంగా ఆటోలకు గిరాకి లేకుండా పోయిందన్నారు. రోజు రూ.150 కూడా రావడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. వీరిని ఆదుకునేల ప్రభుత్వం ప్రత్యామ్నయంగా ఉపాధి అవకాశాలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కుంటాల రాములు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



ముథోల్‌లో రాస్తారోకో చేస్తున్న ఆటో డ్రైవర్లు

ముథోల్‌లో రాస్తారోకో..

ముథోల్ : కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతూ బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని బాసర-భైంసా రహదారిపై ఆటో డ్రైవర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల జీవన ఉపాధిని దెబ్బతీసిందన్నారు. రోజువారి కుటుంబ పోషణ కష్టంగా మారిందని, ప్రయాణికులు ఎవరు ఆటోలో ఎక్కడం లేదన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఆందోళనతో రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆటో డ్రైవర్లకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేశారు. ఇందులో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు లింగన్న, ఆటో యూనియన్ సభ్యులు ప్రవీణ్, సాయినాథ్, పాల్గొన్నారు.

ఎంపీపీ పదవికి మహిపాల్‌రెడ్డి రాజీనామా

- ఇన్‌చార్జి ఎంపీపీగా రాధ

నవతెలంగాణ-సారంగాపూర్

మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి మహిపాల్‌రెడ్డి రాజీనామా చేశారు. బుధవారం తన రాజీనామా పత్రాన్ని జడ్పీ కార్యాలయంలో డిప్యూటీ జడ్పీ సీఈఓ శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవి లేకున్నా ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. తన వ్యక్తిగత కారణాలతో ఎంపీపీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఇదిలా ఉంటే ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టేందుకు బీజేపీ ఎంపీటీసీ సభ్యులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆర్డీఓనీ కలసి అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారు. ఈక్రమంలోనే ఎంపీపీ రాజీనామ చేయడం సర్వత్ర చర్చనీయంశం అయింది.

ఇన్‌చార్జి ఎంపీపీగా పథాని రాధ..

ఎంపీపీ మహిపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ పథాని రాధకు ఇన్‌చార్జి ఎంపీపీ బాధ్యతలు అప్పగించినట్టు ఎంపిడిఓ సరోజ తెలిపారు. ఈ క్రమంలో పథాని రాధను బీఆర్ఎస్ నాయకులు, కార్యాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి రెడ్డి, సుపరిండెంట్ శ్యాంసుందర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, అడేల్లి ఆలయ ఛైర్మెన్ చందు, మాజీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి,



మాజీ ఏఎంసీ ఛైర్మెన్ రాజ్ మహమ్మద్, మండల బీఆర్ఎస్ కన్వీనర్ మాధవ్ రావు, ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, నాయకులు సాయన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన యువ కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. సర్వసభ్య సమావేశం ముగిసినంతరం అంబారిపేట్ యువ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, కుమ్మరి రమేష్, కట్ల సాగర్, జక్కుల శీను, మద్దుల శంకర్, శేట్‌పెల్లి నారాయణ, గంగన్న, రేంకల శీను, కొప్పుల రమేష్, కొమ్ము మహేష్, పెంబట్ల శ్రీధర్, కొత్త నరేష్ పాల్గొన్నారు.

మహిళలకు, పిల్లలకు ఆటలు, దీపాలంకరణ పోటీలు



నవతెలంగాణ-నస్పూర్

డిసెంబర్ 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు, పిల్లలకు ఆటలు, దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధా కుమారి-సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షరాలు రాధాకుమారి మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు, పిల్లలకు నిర్వహిస్తున్న ఆటల పోటీలలో అత్యధిక సంఖ్యలో పాల్గొనడం అభినందించదగిన విషయమని తెలిపారు. మహిళలందరూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 23న జరిగే వేడుకల్లో కూడా ఇంతే ఉత్సాహంతో పాల్గొని గెలుపొందిన వారు బహుమతులను అందుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సూర్యలక్ష్మి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, లా ఆఫీసర్ ప్రబంధిత, సీనియర్ పీఓ కాంతరావు, ఆర్కే-7 సంక్షేమ అధికారి సంతన్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్, శారద, తిరుమల, రజిత, ప్రమీల, మల్లీశ్వరి, భవాని, న్యాయ నిర్ణేతలు హేమ, అనురాధ, లత ఇతర సేవా సభ్యురాలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-నస్పూర్



వాహనాన్ని అధిగమించే ప్రయత్నంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందాడు. మరొకరు గాయాలపాలయ్యాడు. ఈ ఘటన మంగళవానం సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నస్పూర్ ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..శ్రీరాంపూర్ కాలనీలోని ఆర్కే-8 కాలనీకి చెందిన గొడిసెల సాయిచరణ్(19) తన స్నేహితుడు బానోత్ సిద్దార్థ్‌తో కలిసి మంచిర్యాల నుండి శ్రీరాంపూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. నస్పూర్ గేట్ సమీపంలో ఓ వాహనాన్ని అధిగమించబోయి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిద్దరినీ మంచిర్యాల ఆస్పత్రికి తరలించగా సాయిచరణ్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. సిద్దార్థ్ పరిస్థితి విషమంగా ఉంది. అతని అన్నయ్య సాయి వికాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రొట్టెపల్లిలో కుమురం భీం విగ్రహావిష్కరణ



నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కుమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్యదైవం కుమురం భీం స్ఫూర్తితో అందరూ ముందుకెళ్లాలని సూచించారు. ఆదివాసుల చట్టాలను ప్రభుత్వాలు పకడ్బందిగా అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. భీం ఆశయ సాధన దిశగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డలక్ష్మి, సర్పంచులు ఆడ జంగు, ఏదుల విజయలక్ష్మి, నాయకులు బొల్లు రమణారెడ్డి, పెంద్రం హన్మంత్, వెడ్మ కిషన్, గ్రామ పటేల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

కేవీకేలో చేపలు, రొయ్యల పచ్చళ్ల తయారీపై శిక్షణ

తెలంగాణ-తాండూర్

కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లిలో నేషనల్ ఫిషరీ డెవలప్మెంట్ బోర్డ్ వారి సౌజన్యంతో రైతులకు చేపల పెంపకం, విలువదారిత ఉత్పత్తులపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రైతులకు చేపలు, రొయ్యల పచ్చళ్ల తయారీపై బుధవారం శిక్షణ ఇచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.శివకృష్ణ ఆధ్వర్యంలో మత్స్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ కుమార్ రొయ్యల పచ్చడిని తయారుచేసి చూపించారు. గ్రామీణ రైతులు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన మత్స్య విభాగంపై దృష్టి పెట్టి చేపలు, రొయ్యల పచ్చడి వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఈ విధంగా మూడవ రోజు కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బందితో పాటు 25 మంది శిక్షణ పొందుతున్న రైతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టంలోని స్థానిక రాజీవ్ చౌకలో వాహనదారులకు బుధవారం పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ అవగాహన కల్పించారు. వాహనాదారులు సరైన పత్రములు కలిగి ఉండాలని, చిన్నపిల్లలకు వాహనములు ఇవ్వరాదని తెలిపారు. ద్విచక్ర వాహనాలు దారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి నడపరాదని వేగంకు మించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100, లేదా 8712656572 ఉపయోగించుకోవాలని, మీ ఏరియాలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరిగినచో పోలీసువారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి మహిళా సాధికారత హబ్



నవతెలంగాణ-నస్పూర్

బాలికల, మహిళల సంరక్షణ, సంక్షేమ అభివృద్ధికి మహిళా సాధికారత హబ్ కృషి చేస్తుందని మహిళా సాధికారత హబ్ జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండలంలోని తీగల్పహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లలో హబ్ జెండర్ స్పెషలిస్టులు మౌనిక, విజయ, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సికలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత హబ్ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆదేశాల మేరకు మహిళా సాధికారత హబ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో బాలికలు, మహిళల సంరక్షణ కొరకు చేపట్టిన కార్యక్రమాలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భేటీ బచావో-భేటి పడావో, లింగ వివక్షత, లింగ సమానత్వం, బాలిక విద్య, బాల్యవివాహాల నిరోధక చట్టం, గుడ్ టచ్-బాడ్ టచ్, సైబర్ క్రైమ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567 తదితర అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14న దివ్యాంగుల ఆటల పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరుగు పందెం, షాట్పుట్, చెస్, క్యారమ్, జావెలిన్ త్రో, మ్యూజికల్ చైర్ పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలు ఉంటాయని, దివ్యాంగులు పోటీలలో పాల్గొనేందుకు ఈ నెల 14వ తేదీ ఉదయం 9.30 గం.లకు హాజరు కావాలని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15వ తేదీన మధ్యాహ్నం 12 గం.లకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

స్వెటర్లు, టవళ్లు పంపిణీ



నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం వార్డన్ మారుబాయి, ఆశ్రమ పాఠశాల చైర్మన్ రఫీ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు స్వెటర్లు, టవళ్లను పంపిణీ చేశారు. చలి తీవ్రతను తట్టుకొనేందుకు విద్యార్థినిలకు ప్రభుత్వం ఐటీడీఏ ఆధ్వర్యంలో స్వెటర్లను అందజేసిందని, మొత్తం 423 మంది విద్యార్థినిలకు స్వెటర్లు, టవళ్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇవి విద్యార్థినిలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

గణిత అధ్యాపకునిపై విచారణ



నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని జూనియర్ కళాశాల గణిత అధ్యాపకుడు నాగరాజు ఫేక్ సర్టిఫికేట్ సమర్పించి ఉద్యోగం పొందిన కారణంగా ఇంటర్ మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు అతనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు డీఐఈఓ శంకర్ బుధవారం తెలిపారు. అనంతరం మండలకేంద్రంలోని జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ బుక్ అయిందని, దీనిపై ఉన్నతాధికారులకు నివేధికలు అందజేస్తామన్నారు. తదుపరి కార్యాచరణ ఇంటర్ మీడియట్ బోర్డు తీసుకుంటుందని తెలిపారు. ఇంటర్‌లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజయ్య ఉన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-వాంకిడి

ఈ నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఉంటుందని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తమతమ నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

జనావాసాల్లో కోతుల స్వైరవిహారం..!

- వారించిన వారిపై మూకుమ్మడి దాడి
- బెంబేలెత్తుతున్న మండల వాసులు
- కాపాడాలని అధికారులకు వేడుకోలు







నవతెలంగాణ-కెరమెరి

అరణ్యంలో ఉండాల్సిన వానర సైన్యం జనావాల్లోకి వచ్చి స్వైరవిహారం చేస్తున్నాయి. కోడి కూతకు ముందే కోతులు ఇండ్లపైబడి విధ్వంసాలకు పాల్పడుతున్నాయి. ఎదురు తిరిగిన వారిపై ముకుమ్మడి దాడి చేస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు బయట తిరగని పరిస్తితులు నెలకొన్నాయి. ఇండ్లను ధ్వంసం చేయడమే కాకుండా మనుషులపై దాడులు చేసి తీవ్రంగా గాయ పరుస్తున్నాయి. తెల్లవారక ముందే వాటి అలజడికి పల్లెలు మేల్కొనే పరిస్తితి నెలకొంది. పండించిన పంటలు, విలువైన వస్తువులు ధ్వంసం చేసి నష్టపరుస్తున్నాయని మండల వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

బెంభేలెత్తుతున్న గ్రామాలు

మండల కేంద్రంతోపాటు మోడీ, ఝరి, గోయాగం, సాంగ్వి, కోండిభాగూడ, దేవపూర్, సుర్ధపూర్, ధనోర, తదితర గ్రామాల్లో కోతులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇండ్లల్లో ప్రవేశించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామాల్లోని వాడవాడకు గుంపులు గుంపులుగా వందల సంఖ్యలో కోతులు ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇలా వాటి ఆగడాలకు అంతులేకుండా పోతుంది. పురాతనమైన పెంకుటిల్లు ఇంటిపై పెంకులు, ఇంట్లోని సామాగ్రీలను ధ్వంసం చేస్తూ, మనుషులపై దాడులు చేస్తున్నాయి. గ్రామల్లో కోతుల దాడులు చేస్తే గాయాలపాలైనవారు ఉన్నారు. పల్లె ప్రజలు, మహిళలు ఆదమరిచినా ఇక అంతే సంగతులు. ఇంట్లోని వస్తువులన్నీ చిందర వందర చేస్తూ, బియ్యం బస్తాలను చింపేస్తూ, నానా రభస చేస్తున్నాయి. ఒకవేల మనిషి చేతిలో సంచి కానీ, ఏవైనా తినుబండారాలు కనిపిస్తే ఒక్కసారిగా మీద పడి రక్కుతూ లాక్కుపోతున్నాయి. వీటి హంగామా చూసి ఎదురు తిరుగుతే గుంపులు దాడులు చేస్తున్నాయి. ఒకేసారి గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతులతో గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటి నుంచి బయటకు రావడానికి వణుకుతున్నారు. అడవుల్లో పండ్ల చెట్ల నరికివేతతో ఆహార కొరత వల్ల కోతులు గ్రామాల్లో చేరుతున్నాయి.

వ్యవసాయ పంటలకు నష్టం

గత నెల రోజుల క్రితం జరి గ్రామానికి చెందిన చిన్నారి పోషన్న అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచాయి. ఏడాది క్రితం మండల కేంద్రానికి చెందిన మోహర్లే నీలకంఠం అనే వ్యక్తిపై పలుమార్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఇలా ఎంతోమందిపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. దీంతో చేతిలో కర్ర లేనిదే బయటికి వెళ్లే పరిస్థితులు లేవు. కోతులను తరిమివేయడం కోసం టపాకాయలు పేల్చిన, గులేర్లతో వెంబడిచినా ఎలాంటి ఫలితం లేదు. అలానే వ్యవసాయ ప్రాంతాలకు వెళ్లి రైతులు పండించినా, కూరగాయలు, పత్తి, కంది, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయి. అటవీ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి కోతుల బెడదనుంచి తమను కాపాడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎల్లంపల్లి నీళ్లు స్థానిక అవసరాలకు కేటాయించాలి

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-హాజీపూర్



ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లోని నీరు స్థానిక అవసరాలకు కేటాయించిన తరువాతే వేరే చోటుకు పంపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అదికారులను ఆదేశించారు. బుధవారం హాజీపూర్ మండలంలోని శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్దనున్న మిషన్ భగీరథ ఇంటెక్ వెల్‌ను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి అధికారులను నీరు ఎక్కడెక్కడికి తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిషన్ భగీరథ నీటి శుద్దీకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రాజెక్ట్ నీరు నియోజకవర్గ ప్రజలకు ఇవ్వాలని, వారి అవసరాలు తీరిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు తరలించాలాని అధికారులను ఆదేశించారు. సంక్రాంతికి త్రాగు నీరు అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంక్రాంతికి మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలకు ప్రతి రోజు రెండు గంటల చొప్పున తాగు అందిస్తామన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఇబ్బంది కలగకుండా సాగు నీరు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దండేపల్లి మండలంలోని రైతులకు సాగు నీరు కడెం ప్రాజెక్ట్ నుంచి అందేలా కృషి చేస్తామన్నారు. అలాగే తాను మాట ఇచ్చిన ప్రకారం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు త్రాగు నీరు, సాగు నీరు అందించిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని అధికారులకు తెలిపామన్నారు. తన పై ఎంతో బాధ్యత ఉంచి తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు తన బాధ్యతగా నిరంతరం తాగు నీరు, సాగు నీరుతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ మధుసూదన్, ఎలంపల్లి ఈఈ స్వామి, గూడెం లిఫ్ట్ ఈఈ దశరథం, గుడిపేట్ ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు పాల్గొన్నారు.

ఆనంద్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో జనవరి 1న నిర్వహించనున్న ఆనంద్ మేళా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళలు అంతరించకుండా ప్రాణం పోస్తూ కళాకారుల్లో ఉన్న కళను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆనంద్ మేళా నిర్వహించడం, ప్రతిభ కలిగిన కళాకారులకు అవార్డులు, పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ గాయకులు ఇర్ఫాన్, నిర్వాహకులు, డాన్స్ మాస్టర్ సంతోష్, నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

ఎమ్మెల్యేగా గెలుపొందిన కోవలక్ష్మిని ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు మొదటిసారి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కూడా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన అవసరాన్ని ఎమ్మెల్యేకు వివరించగా భవిష్యత్తులో తన నిధుల నుంచి ప్రెస్ క్లబ్ భవనం నిర్మించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్, కోశాధికారి శ్రీధర్, సభ్యులు నితీష్, వారణాసి శ్రీనివాస్, సతీష్, ప్రకాష్ గౌడ్, సురేష్, చారి, రమేశ్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఖలీల్, సంతోష్, రాజు, సాయి పాల్గొన్నారు.



చెన్నూర్‌లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తెస్తా

- కాళేశ్వరం అవినీతితో పాటు ముంపు బాధితుల ఇబ్బందులు ప్రస్తావిస్తా
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

నవతెలంగాణ-జైపూర్



చెన్నూర్ నియోజకవర్గంలో హైదరాబాద్ స్థాయి కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి వస్తుందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం చెన్నూర్‌కు వచ్చిన ఆయన కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో రెండిటిని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వార లక్షలాది మందికి వైద్య సేవలు అందించిన సంధర్భాలు ఉండేవని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో కూడా రాజీవ్ ఆరోగ్య శ్రీ అమలు చేయాలని అప్పటి సీఎం కేసీఆర్‌ను కోరినా ఆయన పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం రూ.10 లక్షలకు పెంచడం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆసుపత్రులను ఆదునికరిస్తూ మెరుగైన వైద్య అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఆస్పత్రుల్లో అవసరమైన మేరకు వైద్యులు, సిబ్బందిని నియమించుకునే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడుతానని అన్నారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై ప్రభుత్వం చేపట్టనున్న విచారణంలో భాగంగా ప్రాజెక్టు ముంపు భూముల విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. సింగరేణి ఉద్యోగాల్లో స్థానికులకు అవకాశం కల్పించడానికి కృషి చేస్తానని, సింగరేణి కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ బాదవత్ సంతోష్‌ను ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండకూడదని గత ప్రభుత్వంలో పని చేసినట్టు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రారంబించారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. కిష్టంపేట్‌లో రేణుకా ఎల్లమ్మ దేవాలంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో కోత లేకుండా చూడాలి



నవతెలంగాణ-దహెగాం

వరి ధాన్యం కొనుగోలులో ఎటువంటి కోత లేకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా రైతులు అమ్మిన ధాన్యం విషయంలో కోత విధిస్తే ఊరుకునేది లేదన్నారు. వ్యవసాయ, సహకార, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల వద్ద నుండి ఎటువంటి కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. అలాగే రైతుకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాలని సూచించారు. అధికారులందరూ రైతుల సేవలో నిమగ్నమై రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ దాసరి వేణు, డిసిఓ తారామణి, ఎంపిడిఓ రాజేశ్వర్, సీఈఓ బక్కయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం అధికారులు, సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపిటిసి రాపర్తి జయ పాల్గొన్నారు.

కొత్త పట్టాదారులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలో కొత్తగా పట్టాపాస్ బుక్ పొందిన రైతులు రైతుబంధు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు. నజ్రూల్ నగర్‌లో బుధవారం రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఏఓ మాట్లాడుతూ కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు ఉంటే యాసంగి సీజన్‌లో రైతు బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుబంధు పథకాన్ని పొందాలంటే ఆధార్ కార్డు, పట్టాపాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్సులతో ఏఈఓల వద్ద ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ డబ్బులు పొందాలంటే ఈకేవైసీ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఈకేవైసీ చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే దగ్గరలో ఉన్న మీసేవా కేంద్రంలోగానీ, ఏఈఓల వద్ద గానీ ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. మండలంలో 511 మంది రైతులు ఈకేవైసీ చేసుకోలేదని, తొందరగా ఈకేవైసీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంటే ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌బాబుకు విన్నవించారు. బుధవారం ఆయన నివాసంలో కలిసిన నాయకులు ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి ఉపాధ్యాయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు. 317 జీఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా న్యాయం చేయాలని, కేజీబీవీ, గురుకుల, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, గత పీఆర్‌సీలో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, నూతన పీఆర్‌సీ కమిటీని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదలయ్యేలా చూడాలని కోరారు. జిల్లాలో పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించేందుకు తను శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌బాబు వారికి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం పట్ల కూడా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు శాంతికుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహిపాల్, జిల్లా గురుకులాల కోకన్వీనర్ నరేష్, మండల బాధ్యులు వర్ధ, గోపి, నయీమ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు



కాగజ్‌నగర్ : అవినీతి, కుంభకోణాలమయంగా మారిన కాంగ్రెస్‌కు దేశ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పేందుకు తయారుగా ఉన్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జార్ఖండ్‌లో 40 చోట్ల ఈడీ దాడులు చేపడితే రూ.3,050 కోట్ల నల్లధనం బయటపడిందని, కాంగ్రెస్ అవినీతికి ఇదే నిదర్శనమని అన్నారు. ఇంత పెద్ద కుంభకోణం ద్వారా ఆ పార్టీ దేశానికి మచ్చ తెచ్చిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరోసారి ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి అరుముల్ల పోశం, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు కృష్ణకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, నాయకులు మురళీధర్, కొలిపాక కిరణ్, అరుణ్‌లోయ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలి సారి మంచిర్యాలకు వచ్చిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుకు లక్షెట్టిపేట కాంగ్రెస్ నాయకులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలతో, శాలువాలతో, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తి కొండ శ్రీధర్, నాయకులు మహమ్మద్ సల్మాన్, అజీమ్, అన్వర్ ఖాన్, అయూబ్ ఖాన్, రియాజ్, అజ్జు, సీఫాద్, అజర్, ఫిరోజ్, అశ్వక్ ,షేక్ సమ్మి, రాకేష్ పాల్గొన్నారు.

పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-జన్నారం

పార్లమెంటులో బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య కోరారు. ఛలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిక ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22వ తేదీలోపు పార్లమెంటులో కేంద్రం బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోవడం లేదన్నారు. బీసీ జనన చేపట్టి, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు కేపీ నరసింహులు, గంగాధర్ చారి, ముత్యం రాజన్న లక్ష్మీనారాయణ, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, శంకరయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించే ప్రదర్శనలు జరగాలి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ బి.రాహుల్

నవతెలంగాణ-తాండూర్



శాస్త్రీయ ఆలోచనలను రేకెత్తించే విద్యా బోధన సైన్స్ ప్రదర్శనలు విరివిగా జరగాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ బి.రాహుల్ అన్నారు. బుధవారం బెల్లపల్లిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులాల జోన్-1 జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి విద్యార్థులకు శాస్త్రీయ బోధనలు అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు, ఏమిటి, ఎలా అని తనకు తానుగా ప్రశ్నించుకుంటూ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు పరిశీలన జ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విద్యా బోధన జరగాలన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను అంశాల వారీగా సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ఎగ్జిబిట్స్ గురించి విద్యార్థులను ప్రశ్నిస్తూ ముందుకు సాగారు. మొత్తం 116 ప్రదర్శనలను ఆయా అంశాల వారీగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ప్రతి అంశంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కలెక్టర్ అందజేశారు. ప్రథమ బహుమతి పొందిన 6 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు ఆర్సీఓ కొప్పుల స్వరూప రాణి ప్రకటించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రదర్శనలను అడిషనల్ కలెక్టర్ రాహుల్ ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. సంబంధిత విద్యార్థులను, గైడ్ టీచర్స్‌ను ఆయన ప్రశంశా పత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి బాలికలు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల కోఆర్డినేటర్స్ సంగనభట్ల శ్రీనివాస్, పోలోజు బాలరాజు స్థానిక ప్రిన్సిపల్ సందారాజ స్వరూప, వైస్ ప్రిన్సిపల్ పబ్బతిరెడ్డి స్వరూప రాణి, రీజియన్‌లోని పలు గురుకులాల ప్రిన్సిపల్స్ ఐనాల సైదులు, ప్రేమరాణి, పచ్చల జ్యోతి, రమేష్ బాబు, ఊటూరి సంతోష్, శ్రీనాథ్, సంగీత, స్థానిక పాఠశాల అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది వేమిరెడ్డి పరమేశ్వరి, కంకణాల సమత, పర్వతాల మంజుల, రాంపల్లి దశరత రామ్, కె.శారద, ఆర్.శారద, పి విజయ, జి.స్వప్న, అత్రం అపర్ణ, జి.వనజ, మమత, మానస్, రాధారాణి, పి.శ్రీలత, వి.బాపు, బి.ప్రశాంత్, ఎండీ సాజిద, పి.నాగలక్ష్మి, రవికాంత్, చిహెచ్ లక్ష్మణ్, జి.శైలజ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రదర్శనలు

కె.అక్షిత్, డి.మనీష్ (కాసిపేట బాయ్స్),ఐ.తేజ, ఎం.సాయిరాం (సిఓఈ బాయ్స్ బెల్లంపల్లి) ఎం.అక్షయ, టి.గంగ భవాని(నిజామాబాద్ బాలికలు) జె.అంజన్న, జి.డేవిడ్ (ఏటూరునాగారం బాయ్స్, ములుగు) ఏ.శివచరణ్, ఎం.సాయి కిరణ్ (ఆర్మూర్ బాయ్స్ నిజామాబాద్) వి.సుందర్, బి.శివచరణ్ (మంచిర్యాల బాయ్స్) ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ద్వితీయ స్థానంలో బి.నితీష, జి.లక్షిత (జగిత్యాల బాలికలు) పి.అరుణ్ కుమార్, డి.అభిరామ్ (మంచిర్యాల బాయ్స్), జి.రాజేశ్వర్, కె.కృష్ణ (సిర్పూర్-టి బాయ్స్), జె.మౌనిక, ఎస్.శిరీష(కాగజ్ నగర్ బాలికలు), ఏ.వినయ్, డి.హరీష్(సీఓఈ బాయ్స్, బెల్లంపల్లి) సిహెచ్.సంజన, బి.అంజలి(నవిపేట బాలికలు,నిజామాబద్) ప్రదర్శనలు ద్వితీయ స్థానం సాధించాయి. తతీయ బహుమతి సాధించిన ప్రదర్శనలు విద్యార్థుల వివరాలు కె.హాసిని,బి.నిహారిక (లక్షట్ పేట బాలికలు) జి.విశాల్,ఎం.రుత్విక్ (కోటపల్లి)డి. శ్రీజ, బి.హాసిని(బెల్లంపల్లి బాలికలు) బి.అమూల్య, కె.శ్రీనిధి (ధర్మారం బాలికలు నిజామాబాద్) పి.భూమిక,వైష్ణవి(లక్షెట్టిపేట బాలికలు) డి.అమూల్య,డి.అక్షిత (లెఫ్ట్ పోచంపాడు, నిర్మల్) సాధించారు.

జీఎం మనోహర్‌ని సన్మానించిన సీఎంఓఏఐ అధికారులు



నవతెలంగాణ-మందమర్రి

టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లో ప్రథమ బహుమతి గెలుపొందిన జీఎం మనోహర్‌ని ఏరియా సీఎంఓఏఐ అధికారులు సన్మానించారు. సింగరేణి అధికారులు అధికారుల కుటుంబ సభ్యులకు ఆఫీసర్స్ క్లబ్ షటిల్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 పేరిట శ్రీరాంపూర్‌లో ఈ నెల 8,9,10 తేదీలలో మూడు రోజులు పాటు నిర్వహించిన టోర్నమెంట్‌లో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్ రెండింటిలోనూ మొదటి స్థానం దక్కించుకుని బహుమతులను కైవసం చేసుకున్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎంఓఏఐ తరుపున జీఎంని ప్రశంసిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సీఎంఓఏఐ సభ్యులు డీవై ఎస్-ఎస్ఓ నర్సయ్య, సీనియర్ ఏఓ ఎఫ్ అండ్ ఏ రమేష్, డీజీఎం ఐడి రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

గీతాజయంతి రజతోత్సవాలు విజయవంతం చేయండి



నవతెలంగాణ-నస్పూర్

డిసెంబర్ 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే గీతాజయంతి రజతోత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సత్సంగ్ అధ్యక్షుడు రాజేశం కోరారు. బుధవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కృష్ణ కాలనీ శివాలయ ప్రాంగణంలోని గీత మందిరంలో ఏడు రోజులు సప్తాహ నిర్వహించబడుతుందని, 20వ తేదీన గురువుల పాదపూజ, మాలధారణ, శోభయాత్ర ఉంటుందని, 21వ తేదీన కుంకుమ పూజ నిర్వహించబడుతుందని, 22వ తేదీన 18 హోమ గుండాల్లో గీత హోమాలు గీత ప్రాముఖ్యత జ్ఞాన సరళి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా 1998లో మొదలైన సత్సంగము 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా శ్రీహరి మోహన్ స్వామి, విష్ణు సేవానందగిరి స్వామి హాజరవుతారని తెలిపారు. 21, 22, 23 తేదీలలో అల్పాహారము, అన్న ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అనంతరం 23వ తేదీ దాసరి రాజేశం గురువుకు తులాభారం నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డీడీ ప్రసాద్, ట్రెజరరీ లక్ష్మీనారాయణ, నస్పూర్ గీతా మందిర అధ్యక్షుడు రాంబాబు, ఆర్‌కే 8 గీత మందిర అధ్యక్షుడు సారయ్య, కృష్ణ కాలనీ గీతా మందిరం అధ్యక్షుడు రాజమౌళి, రాజేశ్వరి, స్వర్ణకుమారి, లక్ష్మి సత్యవతి, రమాదేవి, అనసూయ పాల్గొన్నారు.

వరల్డ్ స్కిల్ పోటీలకు రిజిస్టర్ చేసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

వరల్డ్ స్కిల్ కాంపిటేషన్స్-2024 ఫ్రాన్స్‌లో నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, దీనికి ఈ నెల 20వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆటోబాడీ రిపేర్, ఆటోమొబైల్ టెక్నాలజీ, బేకరి, బ్యూటీథెరఫి, సీఎన్‌సీ మిల్లింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐటీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఫర్ బిజినెస్ జాయినరీ మొదలైన దాదాపు 50కి పైగా నైపుణ్యాలలో అభ్యర్థులు పోటీ పడవచ్చని తెలిపారు. ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర ప్రీ-నేషనల్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ లోగా స్కిల్‌ఇండియాడిజిటల్.జీఓవీ.ఇన్ వెబ్సైట్ ద్వారా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 15 నుండి 17 వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. పోటీలకు ఎంపికైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాడి ప్రభాస్, ప్రథమ సంవత్సరం చదువుతున్న గొర్లపల్లి హరికృష్ణ, దుర్గం వంశీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి క్రికెట్ పోటీలలో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి, ఈ నెల జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ రేసు ఉపేందర్, పీడీ సట్ల శంకర్, పిఈటి కోట యాదగిరి, ఉమ్మడి ఆదిలాబాద్ స్కూల్ గేమ్స్ కార్యదర్శి బి.బాబురావు, హౌస్ మాస్టర్ కోసరి మహేష్ చంద్ర ఉన్నారు.

ఏఐటీయూసీతోనే హక్కుల సాధన



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో ఏఐటీయూసీ తోనే కార్మికుల హక్కుల సాధన సాధ్యమవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల ఉద్యమ చరిత్ర కలిగి, కార్మిక వర్గ హక్కులు సౌకర్యాలే ధ్యేయంగా వర్గ దృక్పథంతో పనిచేస్తూన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను కార్మికులు ఆదరించి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిర్మాణలేమితో ఉన్నటువంటి సింగరేణిలోని మిగతా జాతీయ సంఘాలు లేదా ప్రాంతీయ సంఘాలు బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించలేవన్నారు. అందువల్ల ఏదేని ఉద్యోగి ఇలాంటి సంఘాలకు వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే కార్మికుల ఐక్యతకు భంగం కలుగుతుందని, ఇది కార్మికులకు పరీక్షా సమయం విజ్ఞులైన సింగరేణి ఉద్యోగులు బాగా ఆలోచించి ఇలాంటి విచ్ఛిన్నకర పాత్ర పోషిస్తున్న పాలకవర్గ ట్రేడ్ యూనియన్లను, పైరవీకారి ట్రేడ్ యూనియన్లను ఓడించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టులో పెట్టిన విధంగా చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పెరిక్స్ (అలవెన్స్‌ల)పై పడే ట్యాక్సును కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు ఇప్పిస్తామన్నారు. గతంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఒప్పందంలో భాగంగా ఆనాడు ఈ పథకాన్ని కార్మికులు ఇష్టపడనందువల్ల ఇది అమలు కాలేదని గుర్తు చేశారు. ప్రస్తుత అవసరాల రిత్యా అదే స్కీమును పునరుద్ధరిస్తూ, ప్రతి కార్మికునికి 200 గజాల భూమి రూ.20 లక్షలు వడ్డీ లేని రుణాన్ని యాజమాన్యం ద్వారా అమలు చేయిస్తామని తెలిపారు. సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌లకు అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్లతో సహా ఏ కేటగిరీ కార్మికుడు అయిన ఇష్టపడి దరఖాస్తు చేసుకుంటే సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు వెళ్ళు విధంగా అవకాశము కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, ఆర్కె న్యూ టెక్ ఫిట్ సెక్రటరీ ఆకుల లక్ష్మణ్, బెల్లంపల్లి రీజియన్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, హెడ్ ఓవర్మెన్లు చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, అదే వెంకటేష్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

ఏఐటీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-మందమర్రి



కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తే సంఘం ఏఐటీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకే-5 గనిపై బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల హక్కుల రక్షణకు సంస్థ పరిరక్షణకు నిరంతరం పోరాడే సంఘానికి మద్దతు తెలిపాలని కోరారు. సింగరేణిలో మొన్నటిదాకా బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన టీబీజీకేఎస్ మితిమీరిన రాజకీయ జోక్యం వలన సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే రాజకీయ జోక్యంతో సంస్థను ఆర్థికంగా దోపిడీ చేయాలని ఇప్పుడు కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మొన్నటి వరకు కార్మిక సమస్యలు ఏ మాత్రం పట్టించుకోని యూనియన్లు, ఇప్పుడు కార్మికులకు మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతున్నారని, కార్మిక సోదరులు అన్ని విషయాలు గమనించి ఎల్లవేళలా కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తున్న ఏఐటీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏఐటీయూసీ విధి విధానాలు నచ్చి ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మందమర్రి ఏరియా నాయకులు బానోత్ నాగేశ్వర్ నాయక్, బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ గాండ్ల సంపత్ ఆధ్వర్యంలో 40 మంది ఉద్యోగులు యూనియన్‌లో చేరారు. చేరిన వారికి సమ్మయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్మిక సోదరులు అందరూ తప్పకుండా ఏఐటీయూసీ చుక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచి సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బీమానాధుని సుదర్శన్, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బ్రాంచి నాయకులు వెల్ది ప్రభాకర్, జెట్టి మల్లయ్య, కేకే-5 గని ఫిట్ సెక్రటరీ దేవసాని సాంబయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, ఫిట్ కమిటీ సభ్యులు సట్ల కొండయ్య, వెంకటస్వామి, జువ్వాజీ శ్రీనివాస్, పంగ చెంద్రశేఖర్, భూక్య రాజేందర్ పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీదే గెలుపు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపొందుతుందని ఆ సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ధీమా వ్యక్తం చేశారు. ఇందారం-1ఏ గని పిట్ కార్యదర్శి చింతల నవీన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఐకే-1ఏ గని కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 27న నిర్వహించనున్న గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఏఐటీయూసీ ఎన్నికల మెనిఫెస్టో విడుదల చేసిన ఆయన కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పెరిక్స్‌పై టాక్స్ కోలిండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో సొంతింటి పథకం కోసం 200 గజాల భూమిని కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఒప్పందంలో బాగంగా ఇప్పించిందని అన్నారు. అయితే కార్మికుల కోసం కెటాయించిన స్థలం మారుమూల ప్రాంతంలో ఉన్నందున కార్మికులు నిరాకరించారని గుర్తు చేస్తూ ప్రస్తుతం సొంతింటి పథకం పునరుద్ధరిస్తూ ప్రతి కార్మికునికి 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం సింగరేణి యాజమాన్యం ద్వార రూ.20 లక్షలు వడ్డీ లేకుండా రుణం ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. సర్ఫెస్ జనరల్ మజ్దూర్‌ల కోసం అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్‌తో సహా ఏ క్యాటగిరీ కార్మికుడైనా ఇష్టపడినట్లయితే ధరఖాస్తు చేసుకుంటే చాలు సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు అవకాశం కల్పించనున్నామని తెలిపారు. సింగరేణి అనుబంధంగా ఉన్నటువంటి పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్యను అమలు చేయించడం ద్వార కార్మికులపై ఆర్థిక భారం పడకుండా కృషి చేస్తామని తెలిపారు. ఏఐటీయూసీ ప్రకటించిన మేనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుటకు ఏఐటీయూసీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నిన్నమొన్నటి వరకు ఎన్నికలు వద్దు అన్నటువంటి ఇతర కార్మిక సంఘాలు ఇప్పుడు కార్మికులను ఓటు అడిగే నైతిక హక్కును కోల్పోవడం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి కార్మిక సంఘాలకు కార్మిక సోదరులు తగిన విధంగా గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనేక హక్కులు సాధించి పెట్టిన ఏఐటీయూసీ సంఘాన్ని కార్మికులు మళ్లీ ఆదరిస్తారని చుక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా సుమారు 200 మంది కార్మికులు ఏఐటీయూసీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కోశాధికారి నాగభూషణం, ఇందారం ఉపరితల గని పిట్ కార్యదర్శి శ్రీకాంత్ మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జి బాలకృష్ణ, ట్రేడ్స్‌మెన్ ఇన్‌ఛార్జీ విజయకుమార్, పద్దరాజ్, రాజయ్య, సత్తయ్య, సురేష్, తిరుపతి, వెంకటేష్, రమేష్ జయ సూర్య, మైపాల్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, వెంకటేష్, ప్రసాద్, రాజు, వీరబాబు, సారయ్య రాజేందర్, విజయ్, కుమారస్వామి పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఆటో డ్రైవర్స్, ఓనర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నసీరుద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆటో అడ్డా వద్ద, ఆటో జీప్ టాటా ఏసీ డ్రైవర్లు మోకాళ్లపై నిరసన తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత బస్సు పథకంతో టాటా ఏసీ, ఆటో, జీప్, డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ వాహనాలు రోడ్డుపై సక్రమంగా నడవకపోవడంతో వాటికి సంబంధించిన గ్యారేజీలు దుకాణాలు, దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆటో, జీప్, టాటా ఏసీ డ్రైవర్లు, ఓనర్లు నసీరుద్దీన్, బాబా, శంకర్, రాజన్న శ్రీనివాస్, మల్లేష్, నర్సయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును జన్నారం తహసీల్దార్ వేణుగోపాల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వేమనపల్లి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేష్ అన్నారు. బుధవారం నీల్వాయితో పాటు చామనపల్లిలో ఎంపీపీ కోలి స్వర్ణలత, నీల్వాయి ఎంపీటీసి రుద్రభట్ల సంతోష్ కుమార్‌తో కలసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లను విక్రయించి మంచి ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకం వడ్లకు క్వింటాలుకు రూ.2203, కామన్ రకం వడ్లకు రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకొచ్చేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను వెంట తీసుకొని రావాలని రైతులకు సూచించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాలి మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, సహకార సంఘం డైరెక్టర్లు కోరకొప్పుల రమేష్ గౌడ్, చెన్నూరి చందు, సీఈఓ మధూకర్, మాజీ సర్పంచ్ ఎనిగంటి తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పుప్పిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నెండుగురి మధుసూదన్, హమాలి సంఘం అధ్యక్షుడు చింతల బాపు, పంతిరెడ్డి పూర్ణచంద్రరెడ్డి, చెన్నూరి పురుషోత్తం, మంత్రి రమేష్, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ బయోమెట్రిక్ కేంద్రాలు పెంచాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఈ-కేవైసీ కోసం భారత్ గ్యాస్‌కు అనునిత్యం వందలాదిమంది వినియోగదారులు వస్తున్నారని, మండల కేంద్రాల్లో బయోమెట్రిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కోట వెంకన్న కోరారు. కలెక్టర్ బోర్కడే హేమంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ అప్డేట్ కోసం ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతోందని, దీనికి అనునిత్యం వివిధ మండలాల నుండి వందలాది మంది వస్తున్నారని తెలిపారు. దీంతో వారు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. మండలాల వారిగా ఎక్కడికక్కడ బయోమెట్రిక్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా ఏజెన్సీని ఆదేశించాలని కోరారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున బెల్ట్ షాపులున్నాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని నాగల్‌కొండ, ఇలియాస్ నగర్ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు హజిమలంగ్, ఇర్షద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో చేరాగా.. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల నుంచి ఇతర పార్టీలో కష్టపడి పనిచేసిన గుర్తింపు లేదని కారణంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన ఎమ్మెల్యే బొజ్జును వారు సన్మానించారు. వారి వెంట నాయకులు ఇలియాస్, హాసన్ ఉన్నారు.

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రిని కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-తలమడుగు



రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మండల జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కాలనీలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు చురుగ్గ పని చేయాలని మంత్రి సూచినట్లు గణేష్ రెడ్డి తెలిపారు. అదే విధంగా మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వృద్ధాశ్రమంలో గడుగు శరణ్ జయంతి



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో గడుగు శరణ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత గడుగు శరణ్ కుమార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గడుగు గంగన్న మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ, సామాజిక సేవలు అందిస్తున్నానని తెలిపారు. తన కుమారుడు శరణ్ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత విస్తరిస్తామన్నారు. అనంతరం వృద్ధశ్రమంలో భజన గీతాలను పొన్నారి, హస్నాపూర్, ఖోడద్, భరంపూర్ గ్రామాలకు చెందిన బృందాలు గీతాలు పాడారు. అంతకు ముందు శరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ కొండ రాజన్న, సభ్యులు దాసరి రమేష్, ఎంబడి ప్రదీప్, గడుగు భూమన్న, గోపాల్, ఆశన్న, శివన్న, పొచ్చన్న, లింగారెడ్డి, నిమ్మల గంగన్న, హరీష్, విజయ్, ఆదర్శ్, సంతోష్ , రఘు, విలాస్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని లక్ష్మపూర్ గ్రామంలో బుధవారం ప్రయాణికులకు రోడ్డు భద్రతపై ఆర్టీసీ అధికారులు అవగాహన కల్పించారు. రోడ్డుపై బైక్ నడపేవారు హెల్మెట్ ధరించాలని, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలన్నారు. ఆర్టీసీ గమ్యం యాప్ గురించి వివరిస్తూ ప్రయాణికులకు ఇన్‌స్టాల్ చేసి ఇచ్చారు. పెళ్లిళ్లకు శుభకార్యాలు, విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన బస్సులను అందిస్తామని అధికారులు తెలిపారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులకు స్వామి దర్శనానికి అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులను ఇస్తామన్నారు. ప్రత్యేకంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరికి బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) విశ్వనాథ్, ఎం.ఎఫ్ శ్రీకర్, విలేజ్ బస్ ఆఫీసర్ సతీష్ పాల్గొన్నారు.

బీసీ కులగణనపై ప్రధాని మోడీకి వినతిపత్రం


నవతెలంగాణ-తలమడుగు

బీసీకుల జనగణన చేయాలని ఓయూ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎల్చల దత్తాత్రేయ కోరారు. ఈ మేరకు 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం ప్రధాన మంత్రి మోడీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ 90 సంవత్సరాలుగా బీసీ కులాలు రాజకీయ అనిచివేతకు గురైతున్నాయని, సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం రావాలంటే బీసీ కులగణన ఒక్కటే పరిష్కారమన్నారు. ప్రధాని మోడీ పార్లమెంట్ ఎన్నికలలోపు బీసీ కుల జనగణన చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

సిగ్నల్ లేక..సమాచారం అందక..!

- ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న గిరి పల్లెలు
- సమస్య తీవ్రతపై దృష్టిసారించని అధికారులు

నవతెలంగాణ-తలమడుగు



సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందినప్పటికి ఇంకా గిరి గ్రామాలు వాటికి అనుగుణంగా ఎదగడం లేదు. దానికి ప్రధాన కారణం సెల్ ఫోన్ సిగ్నల్స్ రాకపోవడమే. గుట్టపైన ఉన్న గ్రామాలకు సెల్ సిగ్నల్ అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్, ఇతర వాటికి ఫోన్ చేయలంటే గుట్ట దిగాల్సిందే. తలమడుగు మండలంలోని గిరిజన గ్రామలైన పల్సి -బి, పల్సి-బి తాండా గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. రెండు గ్రామాల్లో దాదాపు రెండు వేలకుపైగా జనాభా ఉన్నప్పటికీ సిగ్నల్ సమస్య



కారణంగా ఇక్కట్లు తప్పడం లేదు. అత్యవసర సమయంలో ఫోన్ మాట్లాడాలంటే దాదాపు మూడు కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్ ఫోన్ వాడకం నిత్య జీవితంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న నేపథ్యంలో స్థానికులు సిగ్నల్స్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. ఉన్నత చదువులు ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్‌లో కొనసాగుతున్నాయి. ఇక్కడి యువతకు ఆన్‌లైన్ చదువులకు కూడా గుట్ట దిగాల్సి వస్తుంది. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులను కలిసి గుట్టపై టవర్ ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా తమ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించి ఇబ్బంది దూరం చేయాలనీ కోరుతున్నారు.

రెండు కిలో మీటర్లు పోవాలి

మహేందర్, డిగ్రీ విద్యార్థి పల్సి(బి) తండా



గ్రామానికి సెల్ సిగ్నల్ లేక రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి మాట్లాడాల్సిన పరిస్థితి. ఆన్‌లైన్ తరగతులు ఉన్నప్పటికీ సిగ్నల్ లేకపోవడంతో చదువు లేకపోతున్నాం. కొండపై ఉండడంతో బస్సులు, ప్రైవేట్ వాహనాలు రావు. చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఇటు సెల్‌ఫోన్ సిగ్నల్, రవాణా సౌకర్యం లేకపోవడంతో సంవత్సరాల తరబడి గిరిజనులు వెనుక బాటు తనానికి గురవుతున్నాం. అధికారులు స్పందించి సెల్ టవర్‌తో పాటు రవాణా సౌకర్యం కల్పించాలి.

ఓటమిలోనూ ప్రజలకు సేవ చేస్తా

- మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



తన రాజకీయ ప్రస్థానంలో సర్పంచ్ నుండి మంత్రి వరకు ప్రజలతో మమేకమై ముందుకు సాగానాని అదే స్ఫూర్తితో ఓటమిలోను ప్రజలకు సేవ చేయడానికి ముందుకు సాగుతానని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం పట్టణంలోని రణదివేనగర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోగు రామన్నకు స్థానికులు శాలువాతో సత్కరించి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం నూతన శివాజీ మహారాజ్ విగ్ర ఏర్పాటుకు స్థానికులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మొదట కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం నేటి వరకు ప్రజలతో మమేకమై కొనసాగిందని, ఓటమిపాలైన నిరుత్సాహపడకుండా ప్రజలతోనే ముందుకు సాగుతానన్నారు. శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. కేసీఆర్‌పై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శివాజీ మహారాజ్ పాలనలో లేనటువంటి అసమానతలను నేడు కొన్ని పార్టీలు చూయించడం సబాబు కాదన్నారు. ఎల్లవేళలా ప్రజానీకానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రణదివే నగర్ అభివృద్ధి, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమైందని గుర్తు చేశారు. పట్టణం, పల్లెల్లో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. కొత్త ఎమ్మెల్యే పాత పనులు కాకుండా కొత్త పనులు చేసి వారి పారదర్శకతను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, అధికార ప్రతినిధి గంగారెడ్డి, కౌన్సిలర్లు అశోక్ స్వామి, వెనుగంటి ప్రకాష్, భరత్, కోవా వరి, ఇమ్రాన్, నాయకులు ఇజ్జగిరి నారాయణ, పర్వీన్ ఫెరోజ్, మంచికట్ల ఆశమ్మ, నంద, చిందం రవి పాల్గొన్నారు.

ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

- జనవరిలో పంచాయతీ, అనంతరం పార్లమెంట్ ఎన్నికలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

2024 పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరిలో పంచాయతీ అనంతరం పార్లమెంట్ ఎన్నికలు జరిగే సూచనలుండడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముందస్తుగానే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించి స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. 2019 ఎన్నికల్లో సోషల్ వెల్ఫర్ బాలికల గురుకుల పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలలను ఎంపిక చేశారు. వాటిని అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అయితే నోటిఫికేషన్ వచ్చే ముందు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల కమిషను కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూం వివరాలను అందిజేయనున్నారు. కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకురాలు నలంద ప్రియ, అధికారులున్నారు.

క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జోనల్ స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతరావ్ అన్నారు. బుధవారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14 బాయ్స్, అండర్-17 బాలికల క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. క్రీడాకారులు వచ్చి వారి ప్రతిభను చూపించారు. జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతరావ్ మాట్లాడుతూ ఈనెల 15న నిర్మల్‌లో జరిగే జోనల్ స్థాయి అండర్-14, 17 క్రికెట్ పోటీలకు జిల్లా జట్టును ఎంపికకు పోటీలను నిర్వహించామన్నారు. అక్కడ ప్రతిభ కనబర్చిన వారు 23 నుంచి గద్వాలలో జరిగే రాష్ట్ర స్థాయికి ఎంపికవుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటేల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పోటీల్లో రాణిస్తు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్లు దయానంద్ రెడ్డి, లస్మన్న పాల్గొన్నారు.

'పక్షులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది'



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అడవిలో పక్షులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటో గ్రాఫర్ లింగపల్లి కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ హైదరాబాద్ దూలపల్లి అకాడమీ నుంచి 50 మంది బీట్ ఆఫీసర్లు బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అడవుల్లో క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు. వీరి వెంట ఇన్‌చార్జి ఎఫ్‌డీఓ సంగీత ఉన్నారు. వీరికి లింగంపల్లీ కృష్ణ హరిత వనంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న పక్షులు, వన్యప్రాణు గురించి క్లుప్తంగా వివరించి తాను స్వయంగా తీసిన చిత్రాలను వారికి చూపించారు. అడవుల్లో ఉండే ప్రతీ పక్షులు, వన్య ప్రాణుల గురించి నిఘా పెట్టి వాటిని కాపాడేందుకు అటవీ శాఖ అధికారులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారికి సూచించారు.

యాసంగిలో శనగ సాగు

- సస్యరణతో మంచి దిగుబడులు
- వ్యవసాయ అధికారుల సూచనలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

యాసంగి పంటగా మండల రైతులు ప్రధానంగా శనగను సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో అంతర పంట లేకుండా సోయాను సాగు చేసే రైతులంతా రబీలో శనగను వేశారు. ప్రస్తుతం దాదాపు రెండు నెలల దశలో ఉన్న శనగ పంటకు ఎండుతెగులు, వేరుకుళ్ల తెగుళ్లతో పాటు లద్దె పురుగు, శనగపచ్చ పురుగు ఆశిస్తోంది. ఈ పంటలో గడ్డి నివారణ మందులకు అవకాశం లేకపోవడంతో అంతరకృషి ద్వారానే కలుపును నివారించుకోవాల్సి ఉంటుంది. ఇందు కోసం దౌరను కొనసాగించాలని వ్యవసాయ





శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మరో నెల తర్వాత పైరు గుబురుగా మారి దౌరకు అవకాశం ఉండదు. ఇటీవల కురిసిన వర్షాలకు పైరుకు మేలు జరిగినా నీటి నిలువ, అధికశాతం తేమ కారణంగా కొన్ని చోట్ల ఎండుతెగులు, వేరుకుళ్లు తెగులు సోకుతోంది. ఆదిలాబాద్ మండలంలో 7 వేల ఎకరాల్లో యాసంగి శనగ సాగవుతోందని అధికారుల గణంకాలు చెబుతున్నాయి..

అంతరకృషి ద్వారా పంటను కాపాడుకోవాలి

ఎండీ అశ్రఫ్, మండల వ్యవసాయ శాఖ అధికారి



సమగ్ర సస్యరక్షణ, అంతరకృషి ద్వారా శనగ పంటను కాపాడుకోవాలని, లేకుంటే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుంది. ఖరీఫ్‌లో సాగు చేసిన సోయ పంట తాలూకు తెగుళ్లు, పురుగులను గుడ్ల దశలోనే నియంత్రించుకోవాలి. ఇందు కోసం 5 శాతం వేప కషాయానికి, వేపనూనెను కలిసి పిచికారి చేసుకోవాలి. ఎండు తెగులు, వేరుకుళ్ల తెగుళ్ల నియంత్రణకు కాపర్ ఆక్సీక్లోరైడ్, ప్లాంటాసిన మిశ్రమాన్ని డ్రించింగ్ చేసుకోవాలి. ఆకాశంలో మబ్బులు, పొగ కమ్ముకుని ఉండే వాతావరణంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ముందుజాగ్రత్త చర్యగానూ పిచికారి చేసుకోవచ్చు.

సస్యరక్షణపై అవగాహన కల్పించాలి

దామోదర్‌రెడ్డి, రైతు, పొచ్చెర.



రబీలో సాగు చేస్తున్న పంటల సస్యరక్షణ చర్యలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. దిగుబడులు సాధించడంతో పాటు పంటల మార్పిడిపై క్షేత్రస్థాయిలో రైతులకు వివరించాలి. నిత్యం పంట సాగులో వచ్చే అధుతన పద్ధతులను వివరిస్తూ సాగులో కొత్త మెలుకలు తెలియాలి.

తెగుళ్లతో పంటకు నష్టం

లంక రాజేందర్, రైతు చాందా(టి)



ఐదు ఎకరాల్లో శనగ వేశానని, తెగుళ్లతో పంటకు నష్ట వాటిల్లే ప్రమాదం ఉంది. వాతావరణం కారణంగా ఇతర పురుగులు కూడా సోకుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చీడపిడల నుంచి రక్షణ పొంది దిగుబడుటు సాధించేల సూచనలు చేయాలి.

కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై నికరంగా నిలబడుతూ, కార్మిక హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం కేసులకు భయపడకుండా సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. బుధవారం రిమ్స్‌లో పని చేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘంలో చేరారు. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షులు ఎం.గంగన్న వారికి సంఘం కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ రిమ్స్ కార్మికుల హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై కార్మికులు సంఘంలో చేరడాన్ని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. కార్మిక ఐక్యత పోరాటం నినాదంతో సమస్యల పరిష్కారం కోసం ఉత్సాహంతో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జీఓ నెంబర్ 60ను కాంట్రాక్టర్లు అమలు చేయలేదన్నారు. దాని కారణంగా ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం రిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులందరినీ జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించేల చూడాలని కోరారు. అదే విధంగా పర్మినెంట్ చేయాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి పోరాటం చేస్తున్న సీఐటీయూ పోరాటలు, విజయాలను చూసి కార్మికులు సంఘంలో చేరాడం శుభపరిణమని అన్నారు. సమస్యల పరిష్కరానికి సంఘం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, రమేష్, వెంకన్న, సాయి, శివ, రాకేష్, అశోక్, షోయబ్ పాల్గొన్నారు.